జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 23 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10



## ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి** ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద సంఘటన స్థలాన్ని (నాగర్ కర్నూల్ జిల్లా, దోమలపెంట) జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు శనివారం సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రమాదం జరగడానికి గల కారణాలు, తదితర వివరాలను వారు అక్కడ ఉన్న ఇంజనీర్లు, ప్రమాదం నుండి బయటపడ్డ వారితో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఏసిపి మౌనిక ఇతర అధికారులు ఉన్నారు.

# యథేచ్ఛగా..
# చెరువు మట్టి తరలింపు



- రాత్రికి రాత్రే ఇటుక బట్టీలకు అక్రమ రవాణా
- ఆదాయానికి గండి



*చౌటుప్పల్ ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి )*

చౌటుప్పల్ మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతుంది. అనుమతులు లేకుండానే ఇష్టానుసారం చెరువు మట్టిని తవ్వేస్తూ, ఇటుక బట్టీలకు తరలిస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని చెప్పిన, మట్టి మాఫియా హెచ్చరికలు లెక్కచేయకుండా దేవలమ్మ నాగారం చెరువులోని మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

### నిద్రమత్తులో అధికారులు

మట్టి మాఫియా ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దేవలమ్మ నాగారం చెరువు మట్టిని చుట్టుపక్కల ఇటుక బట్టీలకుతరలించారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్థానికంగా ఉండకపోవడంతో మట్టి తరలింపు జరుగుతోంది.కొందరు అధికారుల హస్తం ఉండడంతో మట్టి మాఫియా, ఇటుక బట్టీల నిర్వాహకులు, తమను ఎవరు ఏమి చేసేది లేదనే ధీమాతో మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు

## విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం



నకిరేకల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) నకిరేకల్ మండలంలోని మంగళపల్లి గ్రామంలో శనివారం శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి, గంగ భవాని తల్లి, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, డిసియంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్, బి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నేత బచ్చుపల్లి గంగాధర్ రావు పాల్గొన్నారు. యాదవ సంఘం ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన

వివరాలు2లో..

### మాయమాటలతో రైతులను మభ్యపెడుతున్న..
# ఉత్తంకుమార్ రెడ్డి

- ఎండుతున్న పంట పొలాలకు శ్రీరామ్ సాగర్ నీళ్లు అందించాలి
- బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ



**మునగాల, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):**-సూర్యాపేట జిల్లాలో మునగాల, పెన్ పహాడ్ ,చివేంల, మోతే మండలాలలో వరిపైరు సేద్యం చేసిన రైతుల పంట పొలాలు ఎండిపోతుంటే చోద్యం చూస్తున్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తక్షణమే ఉత్తి మాటలు కట్టిపెట్టి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీళ్లు విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని బిఆర్ఎస్ మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు

వివరాలు5లో..

## టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**నకిరేకల్ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వాక్యాలు చేసిన గుంతకండ్ల జగదీశ్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని శనివారం టిడిపి కట్టంగూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో భువనగిరి పార్లమెంటరీ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్ రెడ్డి, దళిత విభాగం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, కట్టంగూరు మండల పార్టీ మాజీ అధ్యక్షులు బురుగు తిరుమలేష్, కట్టంగూరు మండల మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీపాద నంద కుమార్, కట్టంగూరు మండల మాజీ కార్యదర్శి రామకృష్ణ, చింతల సైదులు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై దిగ్భ్రాంతి...

**- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి..**

**- అందరూ సురక్షితంగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నా...**

**దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్...**



**దేవరకొండ, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి )** ఎస్ఎల్‌బీసీ టన్నెల్, స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14కిలోమీటర్ ఇన్లేట్ వద్ద (దోమలపెంట దగ్గర)సిపేజ్ ను పూడ్చివేసిన కాంక్రీట్ సెగ్మెంట్ స్లిప్ అవడంవల్ల జరిగిన ప్రమాదంపై బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ..గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పెళ్లి కుమారుడు వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్




**నకిరేకల్ ఫిబ్రవరి 22ప్రజా జ్యోతి** నకిరేకల్ పట్టణంలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ లో ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ బూతుకూరి మధుసూదన్ రెడ్డి కుమారుడు పెళ్లి కుమారుడు కార్యక్రమంలో శనివారం మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ పాల్గొని నూతన పెళ్లి కుమారున్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ యాసారపు లక్ష్మి వెంకన్న, పోతుల సునిత రవీంధర్, మట్టపల్లి కవిత వీరేంధర్, ఘర్షకోటి సైదులు, రామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 24వ, తేదీన రాజపేటలో చికెన్ మేళా

**రాజపేట ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)**ఈనెల 24వ తేదీన మండల కేంద్రమైన రాజపేటలో చికెన్ మేళ కోడిగుడ్డు ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలేరు శ్రీ వెంకటేశ్వర ఐచరీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బొల్ల రాఘవరెడ్డి తెలిపారు. శనివారం ఆయన వివరాలు చెబుతూ సుమారు మూడు క్వింటాళ్ళకు పైగా చికెన్ ఫ్రై బాయిల్డ్ ఎగ్ ఉచితంగా పంపిణీ చేపట్టనున్నట్లు వివరించారు. బర్డ్స్ లు పై వస్తున్న పుకార్లను తిప్పికొట్టేందుకు ఉచిత చికెన్ ఫ్రై కోడిగుడ్డు పంపిన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమం రాజపేటలో ప్రారంభమవుతుందని చెప్పారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం





**నకిరేకల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ మండలంలోని మంగళపల్లి గ్రామంలో శనివారం శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి, గంగ భవాని తల్లి, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, డిసియంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్, బి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నేత బచ్చుపల్లి గంగాధర్ రావు పాల్గొన్నారు. యాదవ సంఘం ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన గుడిలో పెద్దగొల్ల కుర్ర యల్లయ్య, గుడి అధ్యక్షుడు గొడ్డేటి సైదులు కుల సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గోన్నారు. అనంతరం యాదవసంఘం సభ్యులందరు కలిసి ఎమ్మెల్యే తో సహా అతిధులందరిని శాలువాలతో సన్మానించారు.

ఈసందర్భంగా యాదవసంఘం సభ్యుల కోరిక మేరకు గుడికి ప్రహరీగోడ సిసి రోడ్డు వేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బచ్చుపల్లి బుజంగరావు, మార్కెట్ డైరెక్టర్ బొల్లెద్దు లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి బచ్చుపల్లి పద్మారవిందర్ రావు, మాజీ ఉప సర్పంచ్ చింతల శ్రీను యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు పూల శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యులు పోలగోని రాములు, పెరుమాళ్ళ నాగయ్య, కట్టా దన్ రాజ్,పార్టీ సీనియర్ నాయకులు బచ్చుపల్లి మునేందర్ రావు, గుండాల సోమయ్య, కందికంటి లింగయ్య, కందికంటి రమేష్, రాచమళ్ళ సైదులు, కొప్పుల వెంకన్న, కందికంటి పాపయ్య, కల్లేం ఈదయ్య, కంచర్ల ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## నమిల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**రాజాపేట, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)**జీవిత సత్యాన్ని ఆవిష్కరిస్తూ నైతిక విలువలతో బతుకు విలువ తెలిపే దిక్సూచి ఉపాధ్యాయుడని నమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశాభివృద్ధికి పిల్లల భవిష్యత్తు తోడ్పడాలని, వేసవిలో ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేయాలని మొక్కల పెంపకం చేపట్టాలని విద్యార్థులకు చెప్పారు. కలెక్టర్ గా పంజా చైతన్య, ప్రధానోపాధ్యాయులుగా ఎం. సాత్విక, సర్పంచిగా చందన, ఉపాధ్యాయులుగా వరుణ్, మణికంఠ, హారిక, పరమేశ్వరి, తనుజ, లక్ష్మీ ప్రియ చక్కగా వ్యవహరించారు. న్యాయ నిర్ణయాలుగా ఉపాధ్యాయులైన హేమమత, ఎం. భార్గవి, రజితలు వ్యవహరించారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందించారు.



## రాజపేట మండలంలో అక్రమంగా

# మట్టి, ఇసుక, బియ్యం తరలింపు

**- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం**

**- అక్రమ దందా వెనక పలు పార్టీల, పెద్దల హస్తం**



**రాజాపేట, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** రాజపేట మండలంలో అక్రమ ఇసుక, మట్టి, బియ్యం దందా రోజురోజుకు వివిధ పార్టీల పెద్దల మద్దతుతో పెరిగిపోతూనే ఉంది. రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ వ్యాపారం అధికారుల పోలీసుల నిర్లక్ష్యంతో మూడు పువ్వులు ఆరు కాయలు ఉన్నట్లుగా విరాలజిల్లుతోంది. అదేమిటి అని అడిగిన వారు బెదిరింపులకు గురవుతున్నారు. లక్షల రూపాయల నుండి కోట్ల రూపాయల వరకు ఈ దందా నిత్యం కొనసాగుతూనే ఉంది. బేగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలో నరసింహులు గుట్ట అక్రమ మట్టి తరలింపుతో సగం మాయమైపోయింది. కానీ ఇప్పటివరకు రెవెన్యూ మైనింగ్ అధికారులు ఒక్క ట్రాక్టర్ మట్టి అనుమతి కూడా ఇవ్వలేదు. సర్వే నెంబర్ 216 లోని పోరంబోకు మట్టిగుట్ట దొంగల చేతిలో కరిగిపోతూ వస్తుంది. ఇంకే కాకుండా మండలంలోని పలు గ్రామాలలో ఇసుక రవాణా ఇష్టం వచ్చినట్లుగా జరుగుతుంది. చెక్ డాములు నీటి ప్రవాహము లాంటివి ఇవేవీ అక్రమ ఇసుక దందా చేసే వారికి కనబడడం లేదు. అటు రెవెన్యూ ఇటు పోలీసు యంత్రాంగం ఇసుక వ్యాపారస్తులకు మద్దతు పలుకుతున్నట్లుగానే కనిపిస్తుంది. పిడిఎస్ బియ్యం దందా 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రతినెల జోరుగా సాగుతోంది. రేషన్ షాపుల వద్ద ఇంటింటికి తిరుగుతూ పదహారు రూపాయలకు కిలో చొప్పున బియ్యాన్ని కొనుగోలు చేసి ద్విచక్ర వాహనంలో ప్రత్యేక స్థలంలో డంపు చేసి అర్ధరాత్రి వేళలో టాటా ఏసీలలో డీసీఎంలలో ఇతర ప్రాంతాలకు విక్రయిస్తూ బియ్యం మాఫియా చూస్తుండగానే జరుగుతుంది. వీటితోపాటు బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయం చెప్పనలవి గా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## భరత్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ

**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ఉన్న ఆదరణ వృద్ధాశ్రమంలో నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వీరాభిమాని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ గౌడ్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎస్కే సమాద్ వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ. ఐతరాజు వెంకన్న. బోడ శంకర్. సంపత్. కరీం ఖాన్. ఎస్కే రఫీ. ఎండి లతీఫ్. సర్వర్ అలీ.ఎండి గౌస్. జిల్లా చిన్న. తదితరులు పాల్గొన్నారు.



# అవగాహనా రాహిత్యంతో కోళ్లను చంపుకోని ఆర్థికంగా నష్టపోవద్దు ..డా పి పెంటయ్య



**అనంతగిరి పిబ్రవరి 22( ప్రజా జ్యోతి)** అవగాహనా రాహిత్యంతో కోళ్లను చంపుకోని ఆర్థికంగా నష్టపోవద్దని పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య అన్నారు. కిష్టాపురం గ్రామంలో బూడిగ వెంకన్న కోళ్ళ ఫారంలో కోళ్లు చనిపోవడం సమాచారంతో కోళ్ల ఫారం సందర్శించి కోళ్ల పెంపకదారులకు అవగాహన కల్పించారు. వెంకన్న తన సొంత పొలంలో ఏ కంపెనీ తో సంబంధం లేకుండా స్వంతగా 10000 బ్రాయిలర్ కోళ్లను పెంచుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రెండు కిలోల నుండి 3 కిలోల బరువు ఉన్న కోళ్లు అమ్మకానికి సిద్ధమయ్యాయి.పక్క రాష్ట్రములో బర్డ్ ఫ్లూ నేపథ్యంలో గత పది రోజులుగా తన వద్ద రెగ్యులర్ గా కోళ్లను తీసుకువెళ్లే వ్యాపారి బయట కోడి మాంసానికి డిమాండ్ తగ్గిందనే నెపంతో కోళ్లను కొనడం లేదని వాపోయారు. ఇప్పటికే మార్కెట్ బరువు పెరిగిన కోళ్లకు ఇంకా మేపితే తనకు దాణా ఖర్చు అదనంగా అయ్యి ఇంకా నష్టపోతారని మార్కెటింగ్ పై అవగాహన లేక గతకొన్ని రోజులుగా కోళ్ళకి దాణా నీరు ఇవ్వడం ఆపి కోళ్లను చంపుకొంటున్నారని అన్నారు. ఇది రైతు అవగాహనా లోపం మాత్రమేనని జిల్లాలో కోళ్లలో బర్డ్ ఫ్లూ లేదని ఈ కోళ్లఫారం లోని కోళ్లన్నీ అత్యంత ఆరోగ్యంగా ఉన్నాయని అన్నారు. అమ్మకాలు జరిగేంతవరకు కోళ్లు బ్రతకడానికి దాణా నీరు ఇవ్వాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా కోళ్ళకి మార్కెటింగ్ కి ఏర్పాటు చేసి రైతు వెంకన్నకి సపోర్ట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు ఒక సూచన ఇస్తూ మన జిల్లాలో బర్డ్ ఫ్లూ లేదని, పక్క రాష్ట్రం నుండి మనకు వ్యాధి సోకకుండా సరిహద్దులో 24 చెక్పోస్ట్ ఏర్పాటు చేసి ఆంధ్రనుండి కోళ్లు మరియు కోళ్ల రవాణాకు వాడే వాహనాలను సైతం రాకుండా అడ్డుకుంటున్నామని తెలిపారు. ప్రజలు నిర్భయంగా కోడి మాంసం గుడ్లు బాగా ఉడికించి తినొచ్చని సూచించారు.పౌల్ట్రీ రైతులకు మార్కెటింగ్ సమస్యలు ఎదురైతే మీ దగ్గరలోని పశువైద్యాధికారిని, పౌల్ట్రీ ఫెడరేషన్ ని సంప్రదించి సహాయం పొందాలని చెప్పారు. భవిష్యత్ లో కోళ్ల ఫారాల్లో జబ్బు రాకుండా ప్రతీ ఫారం వద్ద బయోఫెన్సింగ్ వాడాలని షెడ్ పరిసరాల్ని శుభ్రంగా ఉంచుతూ ఎప్పటికప్పుడు డిసిన్ఫెక్టెంట్ పిచికారీ చేయాలని సూచించారు. చనిపోయిన కోళ్లని లోతుగా గుంత తీసి ఉప్పు సున్నం/ బ్లీచింగ్ పౌడర్ వేసి పూడ్చాలని వీలైతే కాల్చివేయాలని అన్నారు. షెడ్ వారు తప్ప బైటవారిని షెడ్ దగ్గరకు రానీయవద్దని సకాలంలో నట్టల మందు వ్యాధినిరోధ టీకాలు వేసి కోళ్లను కాపాడుకోవాలని, నష్టాలకు దూరంగా ఉండాలని సూచించారు. అసిస్టెంట్ డైరెక్టర్ వెంట మండల పశువైద్యాధికారి డా సురేంద్ర ,సిబ్బంది హుస్సేన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య చాలా కీలకం

**- మైనార్టీ గురుకులంలో ఉత్సాహంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం**



**తుంగతుర్తి, ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి)** విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అత్యంత కీలకమైనదని,ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...విద్యార్థులు 10 వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలనాన్నరు. ప్రతి విద్యార్థికీ జీవితంలో అత్యంత కీలకమైన మలుపు 10వ తరగతితోనే ప్రారంభం అవుతుందని అన్నారు. ఏ వ్యక్తి అయినా జీవితంలో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే 10 వ తరగతి కీలకమని అన్నారు. 10 వ తరగతి తర్వాత ఆ విద్యార్థికి ఉన్నటువంటి ఆకాంక్షను బట్టి ఉన్నత విద్యకు మార్గం ఏర్పడుతుందని అన్నారు. ఆ మార్గాన్ని తానే ఎంచుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఆనవాయితీగా పాఠశాల స్థాయిలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు 10 వ తరగతి చదువుతూ పాఠశాలను విడిచి వెళ్లే విద్యార్థులను అభినందిస్తూ వీడ్కోలు సభ ఏర్పాటు చేయటం జరుగుతుందని అన్నారు. 10వ తరగతి విద్యార్థులు 9వ తరగతిలో ఉన్న విద్యార్థులకు దిశ, నిర్దేశం చేస్తూ వీడ్కోలుగా పలికే సందర్భం జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ హబీబ్ పాష, కాలేజీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, పిఈటి మహేష్, ఫజ్ లూన్, శ్యామలత, సారాజునీసియా, తదితర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ వెంచర్ల పై పోరాటం ఆగదు

**- ఎండి షబ్బీర్ హుస్సేన్**

**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా వేగుల న్యాయ సేవా సమితి సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి షబ్బీర్ హుస్సేన్ విచ్చేసిన అనంతరం మాట్లాడుతూ.. ప్రతి సభ్యుడు ప్రభుత్వ కార్యాలయంలో సమస్యల పరిష్కారం కోసం మండల అధ్యక్షుల వారి సహకారంతో ముందు వెళ్లాలని అని అన్నారు. దశ దిశ నిర్దేశించడం జరిగింది. సమితి సభ్యులకు మునుగోడు వరంగల్ నూతన సభ్యత్వం నమోదు నమోదు చేసుకొని సభ్యత్వ నమోదు పత్రాలను ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి అద్దంకి శ్రీశైల చారి. వరంగల్ జిల్లా అధ్యక్షుడు మారోజు సత్యం. మునుగోడు మండల అధ్యక్షుడు మహేష్. ఉపాధ్యక్షులు పాపయ్య. నార్కెట్ పల్లి సెక్రటరీ ఉప్పరి యాదయ్య. జిల్లా మెంబర్ కలిముల్ జామ. కార్యవర్గ సభ్యుడు యుగేందర్. జి మల్లేష్. పి అరవింద్. తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ సెట్విన్ కో-ఆర్డినేటర్ సరిత



**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** నల్లగొండ పట్టణంలోని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు సెట్విన్ కో ఆర్డినేటర్ ఎం.సరిత ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న ఎడ్యుకేషన్ కోర్సులు, కంప్యూటర్ బేసిక్స్, పీజీ డిప్లమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్, డిటిపి, అదేవిధంగా విద్యార్థినీలకు, యువతులకు కంప్యూటర్, బ్యూటీషియన్, డిప్లమా ఇన్ ఫ్యాషన్ డిజైనింగ్, టెక్ టైల్స్ డిజైనింగ్, కుట్టు మిషన్ తదితర కోర్సులలోలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు .50 శాతం ఫీజు రాయితీతో విద్యార్థులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 24 నుంచి నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో గల ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కనగల సెట్విన్ కేంద్రంలో ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సుమారు 26 రకాల కోర్సులు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్వయం ఉపాధి కోర్సులలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థినీ,విద్యార్థులు స్వయంగా ఉపాధి పొందవచ్చని, అదేవిధంగా జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థిని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాల కోసం 9705041789 సెల్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## శ్రీశైలం సొరంగంలో జరిగిన ఘటనకు సిపిఎం తీవ్ర దిగ్భ్రాంతి

**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** శ్రీశైలం సొరంగ మార్గం వద్ద రిటైన్ వాల్ ఒక్కసారిగా కుప్ప కూలిపోయిందని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట సమీపంలో ఎడమవైపు సొరంగ మార్గం 14 కిలోమీటర్ల వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుందని అన్నారు. ఇంకా ఎనిమిది మంది జాడ తెలియాల్సి ఉన్నదని తోటి కార్మికులు చెబుతున్నారని చెప్పారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం బాధాకరం : సిపిఐ**

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ సొరం గంలో జరిగిన ప్రమాదం పై సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14 కిలోమీటర్ ఇన్లెట్ దోమల పెంట వద్ద ఉదయం ప్రమాదం సంభవించడం బాధాకరం అన్నారు. టన్నెల్ లో చిక్కుకున్న వారిని వెంటనే కాపాడి, క్షతగాత్రులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల...**

ఎస్ఎల్బీసీ టన్నెల్, స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14 కిలోమీటర్ ఇన్లెట్ వద్ద జరిగిన ప్రమాదంపై నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ప్రవేశ పరీక్ష నిర్వహణ కు ఏర్పాట్లు

**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి )**2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశానికి మరియు 6 నుండి 9వ తరగతులలో గల ఖాళీ సీట్ల భర్తీ కొరకు ఈనెల 23వ తేదీన ఆదివారం,నార్కెట్ పల్లి లో గల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల,కట్టంగూర్ నందు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీమతి శమంతకమణి తెలిపారు. 452 మంది విద్యార్థులను ఈ పరీక్ష కేంద్రానికి కేటాయించినట్లు ఆమె తెలిపారు. ప్రవేశ పరీక్ష ఉదయం 11. 00 గంటల నుండి 1.00 గంట వరకు జరుగుతుందని మరియు పరీక్షా సమయానికి ఒక గంట ముందుగా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అనుమతిస్తారని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి వచ్చేటప్పుడు హాల్ టికెట్ తో పాటు బాల్ పాయింట్ పెన్ను, పరీక్ష పాడ్ తప్పనిసరిగా తీసుకొని పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఓఎంఆర్ పద్ధతిలో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్తు, తాగునీటి సౌకర్యం, పరీక్ష రాసేందుకు డెస్క్ బెంచీలు వంటి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# ఒలంపియాడ్‌లో న్యూవిజన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**నకిరేకల్ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి మాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ లో న్యూ విజన్ స్కూల్ విద్యార్థులు జి. వేదితారెడ్డి (6వ తరగతి) రాష్ట్రస్థాయి 2వ ర్యాంక్, పి. రాజ్కుమార్ (8వ తరగతి) రాష్ట్రస్థాయి 4వ ర్యాంక్, ఎమ్. వర్ణిక (7వ తరగతి) జిల్లాస్థాయి 2వ ర్యాంక్, సి. హెచ్. చంద్రశ్రీ నందన్ (7వ తరగతి) జిల్లా 3వ ర్యాంక్, ఎమ్. శుశ్రుత (6వ తరగతి) జిల్లా స్థాయి 3వ ర్యాంక్లు సాధించినారని పాఠశాల ప్రిన్సిపల్ బి. అశోక్ కుమార్ శనివారం తెలిపారు టి. భవ్యశ్రీ (5వ తరగతి), ఎస్. శ్రేయస్ రాజ్ (8వ తరగతి), పి. రాజ్కుమార్ (8వ తరగతి), ఎన్. సాయిశ్రీజ (3వ తరగతి), ఎమ్. అశ్విత (6వ తరగతి), ఎమ్. సూర్యతేజ (8వ తరగతి), జి. దీక్షిత (7వ తరగతి) సిహచ్. రుద్రవేణి (9వ తరగతి) బి. ప్రవళిక (9వ తరగతి) మరియు ఎ. జశ్వంత్ (9వ తరగతుల) వారు జిల్లా స్థాయి కన్సోలేషన్ అవార్డులకు ఎంపిక య్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు .అకాడమిక్ లో నే కాకుండా నాన్ అకాడమిక్ లో కూడా తమ పాఠశాల విద్యార్థులు అద్భుత విజయాలు సాధిస్తూ తమ పాఠశాలకు , తల్లి దండ్రులకు గర్వకారణంగా నిలిచారని పాఠశాల యాజమాన్యం తెలియజేశారు.

# దోమల నివారణకు చర్యలు



**నకిరేకల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ మున్సిపాలిటీ లో ని నాల్గవ వార్డులో పటేల్ నగర్ విద్యానగర్ శ్రీనివాస ఫంక్షన్ హాల్ ఏరియా సంతోష్ నగర్ లో ఉన్న డ్రైనేజీలలో దోమల నివారణ కోసం నాలుగో వార్డ్ కౌన్సిలర్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బందితో మందు స్ప్రేయింగ్ చేయించారు.


# ఎస్ పి ఆర్ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం




**నకిరేకల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ పట్టణంలోని ఎస్ పి ఆర్ పాఠశాలలో శనివారం స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులుఉపాధ్యాయ పాత్రను నిర్వహించి ఎంతో చక్కగా విద్యార్థులకు పాఠాలను బోధించారు. బహుమతులు అందజేశారు.

# కారులో మంటలు... త్రుటీలో తప్పిన ప్రమాదం

**మునగాల ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):-**మునగాల మండలం ఆకుపాముల గ్రామ శివారులోని శనివారం తెల్లవారుజామున నాలుగున్నర గంటల సమయంలో క్రషర్ మిల్లు సమీపంలో హైదరాబాదు నుండి బాపట్ల కు వెళుతున్న కారు లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో వెంటనే గమనించిన కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు కారును పక్కకు ఆపి దిగడంతో ప్రాణాపాయం తప్పింది. కారు పూర్తిగా దగ్ధమైంది.





# కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు ఉద్యమించాలి

## - వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపు




**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కేంద్ర బడ్జెట్ రైతులను, పేదలను కార్మికులను నిండా ముంచిన బడ్జెటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శనివారం దొడ్డి కొమరయ్య భవన్ లో సీఐటీయూ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ 2025 - 26 సంవత్సరం గాను పెట్టిన కేంద్ర బడ్జెట్లో రైతులను వ్యవసాయ కార్మికులను అసంఘటిత రంగా కార్మికులకు మొండి చెయ్యి చూపిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతు కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తూ గ్రామీణ రైతు కార్మికులను ముంచే పద్ధతుల్లో నిర్మల సీతారామన్ పెట్టిన బడ్జెట్ ఉందని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి 63 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది రెండున్నర లక్షల కోట్ల అవసరం ఉండగా నామమాత్రపు కేటాయింపులు చేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. గత బడ్జెట్లో కేటాయించిన కేటాయింపు తప్ప అదనంగా పెంచలేదు. సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయల ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగుతున్నారు. అందుకని పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలని అనేకసార్లు సూచించాము. కానీ ఆ ప్రస్తావనే తేలేదు. అంటే ఈ బడ్జెట్ ద్వారా ఉపాధి హామీ రంగాన్ని ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థమైతుంది. భవిష్యత్తులో రద్దు చేయబోయే ప్రమాదం కూడా ఉందని అన్నారు. రైతుల సమస్యల పైన, కనీస మద్దతు ధర పైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా. రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారు. అయినా ప్రధాని ఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్రనో అర్థం చేసుకోవచ్చున్నారు. అంతేకాదు హైదరాబాదు నుండి విజయవాడకు వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగైదు గంటల సమయం పడుతుంది. అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలని తెలుగు ప్రజలు కోరుతున్న ఆ ఊసే బడ్జెట్ లో ఎత్తలేదు. మరి బిజెపి ఎంపీ ఏం చేస్తున్నారో..! ఆత్మ విమర్శ చేసుకోవాలని ప్రశ్నించారు. మరి ఇది పేదల బడ్జెట్ ఎట్లా అవుతుంది ? అని ప్రధాన మంత్రిని , నిర్మల సీతారామన్ ని నిలదీశారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లే బడ్జెట్ లా ఉన్నదని విమర్శించారు. విద్యా వైద్యాన్ని విస్మరించారు. బీహార్ కు సంబంధించిన బడ్జెట్ లాగా ఉంది. ఎందుకంటే బీహార్ ఆంధ్రప్రదేశ్ మద్దతుతోనే నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారు. కనుక ఈ బడ్జెట్ బిజెపి రాజకీయ ప్రయోజన కోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు ఈ బడ్జెట్ ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య, రైతు సంఘం నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండా శ్రీశైలం, కందాల ప్రమీల, సిఐటియు నాయకులు డబ్బికారు మల్లేష్, ఎండి. సలీం, దండంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు దండం పల్లి సరోజ, కంబాలపల్లి ఆనందు, కత్తుల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# యదేచ్ఛగా చెరువు మట్టి తరలింపు

## - రాత్రికి రాత్రే ఇటుక బట్టీలకు అక్రమ రవాణా
## - ప్రభుత్వ ఆదాయానికి గండి



**చౌటుప్పల్ ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతుంది. అనుమతులు లేకుండానే ఇష్టానుసారం చెరువు మట్టిని తవ్వేస్తూ, ఇటుక బట్టీలకు తరలిస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటునాన్నరు. అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని చెప్పిన, మట్టి మాఫియా హెచ్చరికలు లెక్కచేయకుండా దేవలమ్మ నాగారం చెరువులోని మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

**నిద్రమత్తులో అధికారులు :**

మట్టి మాఫియా ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దేవలమ్మ నాగారం చెరువు మట్టిని చుట్టుపక్కల ఇటుక బట్టీలకుతరలించారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్థానికంగా ఉండకపోవడంతో మట్టి తరలింపు జరుగుతోంది.కొందరు అధికారుల హస్తం ఉండడంతో మట్టి మాఫియా, ఇటుక బట్టీల నిర్వాహకులు, తమను ఎవరు ఏమి చేసేది లేదనే ధీమాతో మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు.



# ఏవీఎం పాఠశాలలో యోగా మహోత్సవం



**నకిరేకల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)**నకిరేకల్ పట్టంలోని ఏవీయం పాఠశాల లో శనివారం యోగ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, ప్రిన్సిపల్ కందాల స్వప్న రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, నాయకులు లింగాల వెంకన్న, గాదగోనికోండయ్య , నరెందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మాయమాటలతో రైతులను మభ్యపెడుతున్న ఉత్తంకుమార్ రెడ్డి

**- ఎండుతున్న పంట పొలాలకు శ్రీరామ్ సాగర్ నీళ్లు అందించాలి.**

**- బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ**



**మునగాల, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):-**సూర్యాపేట జిల్లాలో మునగాల, పెన్ పహాడ్ ,చివేంల, మోతే మండలాలలో వరిపైరు సేద్యం చేసిన రైతుల పంట పొలాలు ఎండిపోతుంటే చోద్యం చూస్తున్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తక్షణమే ఉత్తి మాటలు కట్టిపెట్టి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీళ్లు విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని బిఆర్ఎస్ మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ డిమాండ్ చేశారు, శుక్రవారం మునగాల ,వెంకటరాంపురం, నేల మర్రి గ్రామంలో ఎండిపోతున్న పంట పొలాలను వారు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీళ్ళు అందించి, సూర్యాపేట జిల్లాలో మెట్ట ప్రాంతంలో వేలాది ఎకరాల్లో వరి పంట సేద్యం చేసి లక్షల టన్నుల ధాన్యాన్ని పండించిన రైతులు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వేలాది ఎకరాల్లో సేద్యం చేసిన వరిపంట కళ్ళ ముందు ఎండిపోతుంటే పశువులను మేపుతూ, గొల్ల కురుమల కు వరి పంటను మేపేందుకు తమ భూమిని అప్పచెబుతూ కన్నీరు మున్నీరవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, మునగాల మండల పరిధిలో తాడువాయి, వెంకటరాంపురం, నేలమర్రి, ఈదులవాగు తండా, రేపాల, సీతానగరం, నరసింహుల గూడెం మాధవరం, గ్రామాలలో స్థానిక రైతులు వేలరూపాయలు పెట్టుబడి పెట్టి విత్తనాల ఒడ్లు, నాటు కూళ్ళు, ట్రాక్టర్ కిరాయిలు, పురుగుమందులకు హెచ్చించి ఆర్థికంగా నష్టపోయారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే శ్రీరాంసాగర్ ద్వారా నీళ్లు విడుదల చేయాలని, లేకపోతే వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు తెలిపారు, కెసిఆర్ ని తిట్టడమే పనిగా పెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ శాఖల మంత్రులు మాటలు పక్కనపెట్టి చేతల్లో సాగునీరు విడుదల చేసి పంటలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు.

# నాలా పూడిక తీయుటకు మరమ్మతులు



**నకిరేకల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్స్ కాలనీలో భవ్యశ్రీ హాస్పిటల్ సమీపంలో నాలా పూడిక తీయుటకు మురుగు నీటిని దారి మళ్ళించడం జరిగిందని నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆ కాలనీని పరిశీలించారు. మురికి నీరు అంతా నిండి పోయి దుర్వాసన, దోమలు ఈగలు వచ్చి రోగాల పాలయ్యే ప్రమాదం ఉందన్నారు. కాలనీ వాసులు అభ్యర్థన మేరకు కాలనీలో పర్యటించి పరిస్థితులు తెలుసుకొని సత్వర చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎస్ ఎల్ బి సి టన్నల్ లో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి

**- గల్లంతైన ఎనిమిది మంది కార్మికులను కాపాడాలి**


**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున**



**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఎస్ ఎల్ బి సి దోమల పెంట టన్నెల్ దగ్గర జరుగుతున్న పనులలో శనివారం పనిచేస్తుండగా పైకప్పు కూలి ప్రమాదం సంభవించడం విచారకరమని ఎనిమిది మంది గల్లంతైనట్టుగా ప్రకటనలు వస్తున్నాయని తక్షణమే ఆర్మీనిదించి వారి ప్రాణాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ గతంలో ఐదు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు సొరంగం దగ్గర పనులు పూర్తిగా బంద్ అయ్యాయని, మిషన్లు కూడా నీటిలో మునిగిపోయాయని అది తెలిసిన కూడా రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా తిరిగి పనులను ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ముందు జాగ్రత్తలు పాటించకుండా ఎక్కడెక్కడ లీకేజీలు ఉన్నాయో గుర్తించకుండా పనులు చేపట్టడం వల్లే ఈ ప్రమాదానికి కారణమైందని ఆరోపించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు జయప్రకాష్ నారాయణ, ఇంజనీరింగ్ కంపెనీ యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం వహించడం వల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వీటికి గుత్తేదారుగా ఉన్న జయప్రకాష్ నారాయణ కంపెనీ బాధ్యత వహించాలని ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా వ్యవహరించకుండా పూర్తిస్థాయి విచారణ చేయకుండా వదిలేస్తున్నారని దీనివల్ల ప్రమాదాలు పునరావృత్తం అవుతున్నాయని విమర్శించారు. ఇప్పుడు టనల్ వద్ద జరిగిన ప్రమాదంలో పూర్తిస్థాయిలో ఉన్నత స్థాయి దర్యాప్తు చేయాలని అందుకు బాధ్యులైన జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కంపెనీ పై చర్యలు చేపట్టాలని, అధికారుల నిర్లక్ష్యం ఉంటే వారి పైన కూడా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్మీ ని ఉపయోగించైన యుద్ధ ప్రాతిపదికన తప్పిపోయిన ఎనిది మందిని కాపాడాలని పేర్కొన్నారు.

## శ్రీ మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి అందజేత

**రామన్నపేట ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి )** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో నిధాన్ పల్లి గ్రామంలో వెలసియున్న స్వయంభూ శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి అందజేసిన మాజీ సర్పంచ్ గుత్తా నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో గుత్తా శ్రీనివాస్ రెడ్డి, కట్టగురి ప్రసాద్, బొడ్డు పల్లి సాలి, కొండ వెంకటేష్, పబ్బతి చింటూ గౌడ్ ,కడారి రాజశేఖర్ ,బొడ్డుపల్లి మహేష్, తదితరులు పాల్గొని అందజేశారు.



## వరి సాగు పై అవగాహన కార్యక్రమం






**మునగాల ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):-**వరిలో డ్రం సీడర్ వెదజల్లే పద్ధతులతో (నేరుగా విత్తే వరి సాగు) అధిక దిగబడులు పొందవచ్చని కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త,డి నరేష్ తెలిపారు. శనివారం మునగాల మండలంలోని మాధవరం గ్రామంలో ఐ.సి.ఎ.ఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ,రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీ.ఎస్.ఆర్ ఫండ్ సహకారంతో,నేరుగా విత్తే పద్ధతి వరిసాగు పై చేసే రైతుల కువరిలో డ్రం సీడర్ వెదజల్లే పద్ధతుల వరిలో డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారిపై శిక్షణ కల్పించారు. అదేవిధంగా చీడ పీడల సమస్య, నీటియజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతులును రైతులకు వివరించారు.నేరుగా వరి విత్తనం ద్వారా కూలీల సమస్యను అధికమించవచ్చునుఅని తెలిపారు .కార్యక్రమంలో కే.వి.కే- శాస్త్రవేత్తలు డి.నరేష్, ఎ.కిరణ్, మండలవ్యవసా యఅధికారి బి రాజు,యంగ్ ప్రొఫెషనల్ జి.సంతోష్, వ్యవసాయ విద్యార్థినిలు రైతులు అరవింద్, సురేందర్ రెడ్డి,వెంకటరమణారెడ్డి , సత్యనారాయణ,దిలీప్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో





**మునగాల ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):-** ఈనెల 27న నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని కోదాడ రెవిన్యూ డివిజన్ అధికారి సూర్యనారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

**-రాష్ట్రా బడ్జెట్ లో రజకులకు నిధులు కేటాయించాలి**

**-రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటి సభ్యులు పొన్న ఉప్పలయ్య**



**రామన్నపేట ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి**రజక వృత్తిదారుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించి సంక్షేమ పథకాల్లో రజకులకు ప్రాదాన్యత కల్పించాలని రజక వృత్తిదా రుల సంఘం జిల్లా కమిటి సభ్యుడు పొన్న ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునిపంపుల గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మా ట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన రజక వృత్తిదారుల రాష్ట్ర బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి ఆదుకోవాలని అన్నారు. ప్రభుత ్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించి ఇల్లు లేని రజకులం దరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. రజక వృత్తిదారులకు మోడరన్ సాంకేతిక వృత్తి పరికరాలు ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారులు సిరిసినగండ్ల నరసింహ,దావనూరి పిచ్చయ్య,గంప పద్మ,సిరిసనగండ్ల నర్సమ్మ,దామెర వంశీ,బాసవాడ ఎలందర్, పొన్న అండాలు,పొన్న సాయమ్మ,గంప వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.